ISLAM PRESENTATION COMMITTEE
لجنة التعريف بالإسلام
جمعية النجاة الخيرية

న్యాయ మంత్రిత్వశాఖ

# కువైట్‌లో పెళ్లి

43 వాస్తవాలు హక్కులు మరియు విధులను నిర్వచించాయి

## కువైట్ వ్యక్తిగత స్థితి చట్టం ప్రకారం జీవిత భాగస్వాముల హక్కులు మరియు విధులు

1. భార్య లేదా సంరక్షకుని సమ్మతి లేకుండా వివాహం చెల్లదు

2. మహర్ లేకుండా వివాహం చెల్లదు.

3. డాక్యుమెంటేషన్ సమయంలో అమ్మాయికి 15 యేండ్లు మరియు అబ్బాయికి 17 యేండ్లు ఉంటే తప్ప ఆమె వివాహం డాక్యుమెంట్ చేయబడదు.

4. అమ్మాయి (నిశ్చయించిన) వయస్సు కంటే ముందే (వివాహం కోసం) దీక్ష చేస్తే, ఆమెను ఆపలేరు. ఆమె కేసు న్యాయమూర్తికి పంపబడుతుంది మరియు వివాహాన్ని అనుమతించాలా వద్దా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయమే అంతిమంగా ఉంటుంది.

5. కిఫాఅత్ అంటే సమానత్వం మరియు సరిజోడు. అంటే వివాహ సమయంలో పురుషుడు స్త్రీకి సరిజోడుగా ఉండాలి. మరియు చట్టంం పకారం సమానత్వం యొక్క ప్రమాణం ధార్మికంగా మంచి స్థితి.

6. భార్యాభర్తల మధ్య వయస్సులో ఏకరూపత అనేది భార్య కు మాత్రమే చెందిన హక్కు.

7. కుఫు అంటే, అసమానత విషయంలో, వివాహ ఒప్పందాన్ని రద్దు చేసే హక్కు భార్య లేదా ఆమె సంరక్షకుడికి ఉంటుంది.

8. గర్భం ధరించడం, సమ్మతిని తెలియజేయడం లేదా వివాహం జరిగి ఒక సంవత్సరం గడిచినట్లయితే వివాహాన్ని రద్దు చేసే హక్కు స్వయంచాలకంగా రద్దు చేయబడుతుంది.

9. వివాహాన్ని పూర్తి చేయడానికి షరియత్‌కు విరుద్ధమైన షరతు విధించబడితే, అటువంటి సందర్భంలో వివాహం రద్దు చేయబడుతుంది.

10. వివాహ ఒప్పందంలో మహర్ ఎంత అన్న నిర్ధారణ చాలా అవసరం.

11. మహర్ పేర్కొనబడకపోతే, మహర్-ఎ-మిస్ల్ చెల్లించవలసి ఉంటుంది (మహర్-ఎ-మిస్ల్ అంటే కుటుంబంలోని అదే వయస్సు గల ఇతర మహిళల మహర్)

12. వివాహం జరిగిన వెంటనే భార్య మహర్‌కు అర్హురాలవుతుంది. మహర్ యొక్క ఈ హక్కు భార్యతో దాంపత్య సంబంధం కలిగి ఉండటం వల్ల లేదా మూసిన గదిలో ఏకాంతంలో ఉండటంతో ముగియదు.

13. దాంపత్య సంబంధం లేదా మూసిన గదిలో ఏకాంతంలో గడపడానికన్నా ముందు భార్య కారణంగా విడిపోయినట్లయితే, అప్పుడు మొత్తం మహర్ స్వతహాగా రద్దవుతుంది.

14. దాంపత్య సంబంధం లేదా మూసిన గదిలో ఏకాంతంలో గడపడానికన్నా ముందు భార్య అభ్యర్థన లేకుండానే భర్త తలాక్ ఇచ్చినట్లయితే, భార్య మహర్‌లో సగం చెల్లించవలసి ఉంటుంది.

15. న్యాయమూర్తి ద్వారా నిర్ణయించబడే జీవనాధార సామగ్రిని స్త్రీకి చెల్లించవలసి ఉంటుంది, ఇది మహర్-ఎ-మిస్ల్ మొత్తాన్ని మించకూడదు.

16. వైవాహిక జీవితాన్ని గడపడానికి తీసుకునే ఇంటిలోని అవసరమైన వస్తువులకు సంబంధించిన బాధ్యత మొత్తం భర్తపై ఉంటుంది.

17. భర్తపై నఫ్కా (భరణం) ధర్మసమ్మతమైన వివాహం తర్వాతమాత్రమే భార్యకుతప్పనిసరిఅవుతుంది.నఫ్కాలో సంప్రదాయ ఆహారం, దుస్తులు మరియు వైద్య చికిత్స మొదలైనవి ఉంటాయి.

18. భర్త యొక్క ఆర్థిక స్థితి లేదా దేశ ధరలలో మార్పును అనుసరించి భరణంలో పెరుగుదల లేదా తగ్గింపుకు అవకాశం ఉంది.

19. భర్త భార్య కోసం ఖర్చు చేయడం మానేసిన రోజు నుండి, భార్య యొక్క భరణం భర్తకు రుణంగా పరిగణించబడుతుంది మరియు చెల్లింపు లేదా క్షమాపణ లేకుండా రద్దు చేయబడదు.

20. భర్త తన భార్యను ఆమె వంటి కుటుంబ సభ్యులు నివసించే ఇంట్లోనే ఉంచాలి.

21. • భర్త తన భార్యను తన సవితితో (సవితి ద్వారా కలిగిన సంతానంతో) ఒకే ఇంట్లో ఉంచే హక్కు భర్తకు లేదు.

22. భర్త అనుమతి ఇవ్వకపోయినా, తన మహ్రంతో హజ్ చేసే హక్కు భార్యకు ఉంది మరియు ఆమె భరణం కొనసాగుతుంది.

23. మతిస్థిమితం, పిచ్చి, అపస్మారక స్థితి, పొరపాటు మరియు తప్పిదం, కోపం వంటి సమయంలో ఇచ్చిన విడాకులు చెల్లవు.

24. వివాహం రద్దయిన మరియు గడువు (ఇద్దత్) లో ఉన్న స్త్రీపై తలాక్ చెల్లదు.

25. విడాకులు సాధారణంగా స్పష్టమైన పదాల ద్వారా ధృవీకరించబడతాయి, ఉదాహరణకు (మీరు విడాకులు తీసుకున్నారు, మీరు నాకు హరామ్).

26. భర్తకు తన భార్యకు టిపుల్ తలాక్ ఇచ్చే హక్కు ఉంది, కానీ ఈ తలాక్ ఏక కాలంలో ఇవ్వబడదు.

27. హాని కలిగించడానికి విడాకులు ఇచ్చినట్లయితే, తలాక్-ఎ-బాయిన్ (తుది విడాకులుగా) పరిగణించ బడుతుంది.

28. భరణం చెల్లించనందున తలాక్ ఇస్తే, తలాక్-ఎ-రజయీ (రిటర్న్ అధికారంతో కూడిన తలాక్)గా పరిగణించబడుతుంది.

29. విభేదాల కారణంగా విడాకులు తీసుకున్నట్లయితే, తలాక్-ఎ-రజయీగా పరిగణించబడుతుంది.

30. తలాక్-ఎ-బాయిన్లో రెండు రకాలు ఉన్నాయి: -1బైనూన్రా సుగా: ఇందులో కొత్త వివాహం మరియు కొత్త మహర్ ద్వారా తిరిగి రావడానికి అవకాశం ఉంది. -2బైనూన్రా కుబా: ఇందులో విడాకులు తీసుకున్న వ్యక్తి విడాకులు తీసుకున్న భార్యను తిరిగి పొందడానికి అనుమతించబడదు. ఎందుకంటే ఇది టిపుల్ తలాక్ వంటిది, ఇందులో విడాకులు తీసుకున్న వ్యక్తి ఇంకొకరిని వివాహం చేసుకోవడం తప్పనిసరి.

31. భర్త తన భార్యకు భరణం చెల్లించడం మానేస్తే, అతనితో విడాకులు తీసుకునే హక్కు భార్యకు ఉంటుంది.

32. భార్యాభర్తల్లో ఎవరైనా - అతని లేదా ఆమె మాటలు లేదా చర్యల ద్వారా తన జీవిత భాగస్వామికి హాని కలిగిస్తే, వారు విడిపోవడానికి ఒక పిటిషన్‌ను దాఖలు చేయవచ్చు . హాని కలిగిందని రుజువు కోసం ఇద్దరు పురుషులు లేదా ఒక పురుషుడు లేదా ఇద్దరు స్త్రీల సాక్ష్యం తప్పనిసరి.

33. భర్త ఎటువంటి సహేతుకమైన సాకు లేకుండా ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ కాలం గైర్హాజరు అయినట్లయితే, భార్య విడాకులు కోరవచ్చు, అదే విధంగా ఒక వ్యక్తి తరచుగా యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు సంభవించే దేశాల్లో ఉన్నట్లు తెలిస్తే, 4 సంవత్సరాల తర్వాత, అలాంటి వ్యక్తి చనిపోయినట్లు ప్రకటించబడుతుంది మరియు కోర్టు నిర్ణయం తర్వాత అతను చనిపోయినట్లు పరిగణించబడుతుంది మరియు అతని భార్య తీర్పు అమల్లోకి వచ్చిన వెంటనే ఇద్దత్ పాటించడం ప్రారంభిస్తుంది.

34. ఒకవేళ భర్త మూడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు నిర్దిష్ట తీర్పు ద్వారా జైలులో ఉంటే, ఒక సంవత్సరం జైలు శిక్ష తర్వాత భార్య భర్త నుండి విడాకులు కోరవచ్చు.

35. భార్యాభర్తలలో ఒకరు మరొకరిలో తప్పును కనుగొంటే, వారు ఒకరి మాట వినకుండా వివాహ ఒప్పందాన్ని రద్దు చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చు, అది వివాహ ఒప్పందానికి ముందు లేదా తర్వాత తలెత్తిన లోపమయినా సరే.

36. ఇద్దత్(గడువు) మధ్యలో, భర్త తన మాటలు లేదా ప్రవర్తన ద్వారా భార్యను తిరిగి పొందే హక్కును కలిగి ఉంటాడు.

37. రజఅత్ (భార్యను తిరిగి పొందడం) అనేది సాక్షుల వాంగ్మూలం ద్వారా లేదా అధికారిక ప్రకటన ద్వారా నిరూపించబడుతుంది. మరియు ఇది భార్య యొక్క దృష్టికి తీసుకురావడం కూడా అవశ్యం.

38. పిల్లల పితృత్వం స్త్రీకి చట్టబద్ధమైన భర్త వైపు ఉంటుంది. వివాహం సామాన్య పద్ధతిలో జరిగి ఉన్నా, సాంప్రదాయేతర పద్ధతిలో జరిగి ఉన్నా, లేదా అనుమానాస్పద స్థితిలో జరిగి ఉన్నా. బిడ్డ పుట్టిన తర్వాత ఏడవ రోజు వరకు లేదా బిడ్డ పుట్టాడని తెలిసిన ఏడు రోజుల లోపల పిల్లల సంతతిని తిరస్కరించే హక్కు మనిషికి ఉంటుంది, అయితే సంతతిని నిరూపించే లేదా తిరస్కరించే తుది అధికారం న్యాయవ్యవస్థపై ఉంటుంది.

39. పిల్లల పోషణ హక్కు తల్లికి, ఆ తర్వాత అమ్మమ్మకి, ఆ తర్వాత మేనత్తకు, ఆ తర్వాత తల్లి మేనత్తకు ఉంటుంది. పోషణ హక్కు విషయంలో సమానంగా (కేవలం మేనత్తలు ) ఉంటే, వారి నుండి పిల్లల కోసం ఉత్తమ వ్యక్తిని న్యాయమూర్తి ఎంపిక చేస్తారు.

40. అబ్బాయిని పెంచే హక్కు యుక్త వయస్సుతో ముగుస్తుంది, అయితే అమ్మాయిని పెంచే హక్కు ఆమె వివాహంతో ముగుస్తుంది.

41. ఒక స్త్రీ పునర్వివాహం చేసుకున్నప్పుడు మరియు రెండవ భర్త ఆమె జీవితంలోకి ప్రవేశించినప్పుడు, తల్లి నుండి పోషణ హక్కు రద్దవుతుంది.

42. తల్లిదండ్రులు మరియు తాత అవ్వలకు మాత్రమే సందర్శించే హక్కు ఉంటుంది.



# ముఖ్యమైన నిబంధనలు

వలీ (గార్డియన్): న్యాయస్థానాల ముందు మైనర్ లేదా హక్కులేని వ్యక్తికి పాతినిధ్యం వహించే వ్యక్తి. అలాగే వ్యక్తిగత చట్టానికి అనుగుణంగా అన్ని చట్టపరమైన చర్యలు మరియు ఆర్థిక లావాదేవీలలో అతని తరపున వ్యవహరించే వ్యక్తి. సాధారణంగా ఆ వ్యక్తి తండ్రి అయి ఉంటాడు.

నికాహ్-వివాహం: పవిత్రత, స్వచ్ఛత పునరుద్ధరణ మరియు భార్యాభర్తల రక్షణలో స్థిరమైన కుటుంబ స్థాపన లక్ష్యంతో సంబంధాన్ని కొనసాగించడానికి పురుషుడు మరియు స్త్రీ మధ్య శాశ్వతమైన సమ్మతి మరియు ఒప్పందం.

తలాక్ - విడాకులు: వివాహ ఒప్పందాన్ని స్పష్టంగా రద్దు చేయడం లేదా విడాకులు తీసుకోవాలనే ఉద్దేశంతో వ్యంగ్య పదాలను ఉపయోగించడం.

తలాక్ రకాలు: -1 తలాక్-ఎ-రజయీ: ఇది ఇద్దత్ పూర్తి అయ్యే ముందు వైవాహిక సంబంధాన్ని ముగించదు.

-2 తలాక్-ఎ-బాయిన్: ఇది వివాహాన్ని వెంటనే రద్దు చేస్తుంది.

ఇద్దత్: ఇది స్త్రీ వేచి ఉండే కాలం, ఈ కాలంలో ఆమె తన భర్త మరణం లేదా విడాకుల తర్వాత వివాహం చేసుకోవడానికి అనుమతించబడదు.

ఇద్దత్ కాలవ్యవధి: విడాకులు తీసుకున్న స్త్రీకి మూడు నెలలు మరియు భర్త చనిపోయిన స్త్రీకి నాలుగు నెలల పది రోజులు.

ఇబ్రా: ఒకరి హక్కును లేదా దానిలో కొంత భాగాన్ని ఇష్టానుసారంగా వదులుకోవడం.

అజ్ల్: అంటే ఒక మహిళ తన సంరక్షకుని నుండి వివాహం కోరుతున్నప్పుడు, సరిజోడు గల వ్యక్తిని వివాహం చేసుకోకుండా సంరక్షకుడు అడ్డుకోవడం.

నఫ్కా (భరణం): తన భార్య కోసం ఖర్చు చేయడం భర్తపై భార్య యొక్క తప్పనిసరి హక్కు, భరణంలో ఆహారం, దుస్తులు, మందులు, నివాసం మరియు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన వస్తువులు ఉంటాయి.

ఉర్ఫ్: ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం మరియు ప్రతి ఒక్కరూ దీనిని స్వీకరిస్తారు. అంటే, వారిలో సాధారణమైన పని లేదా వారికి తెలిసిన పదం.

వివాహ ముగింపు: ఇద్దరు భాగస్వాముల ఒప్పంద సంబంధాన్ని రద్దు చేయడం. ఒప్పందంలో లోపం కారణంగా లేదా క్రాంటాక్ట్ కొనసాగింపును నిరోధించే మరియు అడ్డుకునే అత్యవసర పరిస్థితి ద్వారా.

ఖులా: భర్త తన భార్య నుండి లేదా వేరొకరి తరపున పొందే పరిహారం కోసం నిర్దిష్ట పదాలతో భార్యను భర్త నుండి వేరు చేయడం. మరియు ఖులా విషయంలో మళ్లీ భర్త భార్య వద్దకు (పెళ్లి చేసుకోకుండా) తిరిగి రావడం సాధ్యం కాదు.



ద్వారా సిద్ధం చేయబడింది:
**Dr. Ahmad Almutairi**